

# Voice of Jagadguru

advaitam paramanandam — an e-magazine on advaita



## Jagadguru Vani అనుగ్రహ భాషణం సరైన మార్గంలో ఉండండి

భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ గీతలో ఏమన్నారంటే :

యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః | స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే ||



అంటే, ఇతరులకు సరైన మార్గాన్ని చూపించగల సామర్థ్యం ఉన్నవారినే ప్రజలు అనుసరిస్తారు. శ్రేష్ఠులు ఏది ఆచరిస్తారో, దానినే సామాన్య ప్రజలు కూడా ఆచరిస్తారు. అందువల్ల, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు ఎల్లప్పుడూ ధర్మ మార్గంలోనే నడవాలి. వారు కొంచెం తడబడితే, అది ఇతరులను కూడా బాగా ప్రభావితం చేస్తుంది.

కాళిదాసు మహాకవి విరచిత రఘువంశ మహా కావ్యంలో, దిలీప చక్రవర్తి 99 అశ్వమేధ యాగాలను పూర్తి చేశాడు. వందో యజ్ఞం ప్రారంభమవుతున్నది.

అది పూర్తయిన తర్వాత, అతను ఇంద్ర పదవిని పొందగలడు. కానీ దేవేంద్రునికి అది ఇష్టం లేదు, అందుకని యాగాశ్వమును బంధించినాడు.

ఈ సమయంలో, దిలీప చక్రవర్తి కుమారుడైన యువరాజు రఘు మహారాజు, దేవేంద్రునితో ఇలా అంటాడు...

పథః శ్రుతేర్దర్శయితార ఈశ్వరా మలీమసామాదదతే న పద్ధతిం ||

"శ్రేష్ఠులు ఇతరులకు సరైన మార్గాన్ని చూపించవలసి ఉంటుంది, తమంతటతాము తప్పుడు పనులకు వారు పాల్పడరు. అలా చేయవచ్చునా ?"

కాబట్టి, ఎవరైనా ఏ స్థానంలో ఉన్నా, ధార్మిక మార్గాన్ని అనుసరించాలి. మరోవైపు, దానిని పాటించక, తనను ఎవరూ ప్రశ్నించరని భావించి తప్పుడు పనులు చేసిన వారిని ఎవ్వరూ క్షమించరు, గౌరవించరు.

ప్రతి ఒక్కరూ ఈ సత్యాన్ని గ్రహించి, హోదాతో, స్థాయి తో సంబంధం లేకుండా సన్మార్గంలో నడుస్తూ శ్రేయస్సును పొందండి.

**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్యశ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి**
**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

We submit our efforts at the Lotus feet of Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Śrī Bhāratī Tīrtha Mahāswāmiji and Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji

## నమామి భగవత్పాదం

### అధ్యాయము 11. ఉభయ భారతి తో వాదనలు




ఉభయ భారతి కూడా శ్రీ శంకరుణ్ణి ప్రశంసించింది, కానీ ఆ తరువాత చెప్పింది: “మీరు నా భర్త మీద విజయం పొందాలంటే, నన్ను కూడా ఓడించాలి ఎందుకంటే నా భర్త లో సగ భాగం నేను. కాబట్టి నన్ను కూడా ఓడించండి. మీరు దైవాంశ సంభూతులైనప్పటికీ, కారణజన్ములైనప్పటికీ, మీతో వాదన చేయాలని వున్నది.

ఉభయ భారతి శ్రీ శంకరులను చర్చకు అంగీకరించమని ఒప్పించింది. పదిహేడు రోజుల పాటు సుదీర్ఘమైన చర్చ కొనసాగింది. వేద సిద్ధాంతాలు, తత్వాలు మరియు ఇతర శాస్త్రాలలో శ్రీ శంకరుడు అజేయుడని కనుగొన్న ఉభయ భారతి, శ్రీ శంకరులు బాల్యం నుండే బ్రహ్మచారి అని తెలుసుకుని, కామశాస్త్రం, పురుష స్త్రీల మధ్య ప్రేమ యొక్క శాస్త్రం మరియు కామ కళ గురించి ప్రశ్నించాలనే ఆలోచనను ముందుకు తెచ్చింది. శ్రీ శంకరులు ఆ సవాలును స్వీకరించారు కానీ చర్చలను తిరిగి ప్రారంభించడానికి ఒక నెల సమయం కోరారు.

యోగ శక్తులలో నిష్ణాతులైన శ్రీ శంకరుడు మరియు ఆయన శిష్యులు, ఆకాశంలో ప్రయాణించి, అమరుక రాజు మృతదేహాన్ని కనుగొన్నారు. రాజు శరీరంలోకి ప్రవేశించడం, సాక్షిగా ఉండటం ద్వారా ప్రేమ శక్తుల ప్రభావాలను అధ్యయనం చేయడం, ఆపై తన శిష్యులు రక్షించి వుంచిన అతని శరీరంలోకి తిరిగి ప్రవేశించడం గురించి శ్రీ శంకరుడు తన శిష్యులతో చర్చించారు. పద్మపాదుడు తన పూర్తి సమ్మతిని ఇచ్చాడు కానీ యోగి మత్స్యేంద్ర యొక్క జీవిత చరిత్రను ఉదాహరణను గుర్తు చేసినాడు. శ్రీ శంకరుడు తన వాదనలతో తనదైన రీతిలో త్రోసిపుచ్చినాడు : ‘ఇక్కడ కూడా ఆత్మ అన్ని సంబంధాలు లేనిదని, సంబంధం లేని శాశ్వతమైన స్వచ్ఛమైన ఆత్మ అని గ్రహించిన వ్యక్తి విషయంలో, శాస్త్రాల ఆజ్ఞలు మరియు నిషేధాలకు ఎటువంటి అన్వయం లేదు. ప్రపంచాన్ని కేవలం ప్రదర్శనగా గ్రహించిన వ్యక్తికి అన్ని ఫలాలు 12 ఉండవు. నిజమైన జ్ఞాని మంచి మరియు చెడుల భావన నుండి విముక్తి పొందుతాడు. కాబట్టి నేను లైంగిక ప్రేమను ఆస్వాదించినా, దాని నుండి ఎటువంటి చెడు జరగదు. అయితే, నాలాంటి సన్యాసి చర్య ద్వారా ప్రపంచం తప్పుదారి పట్టకుండా ఉండటానికి, నేను ఈ చనిపోయిన అమరుక శరీరం ద్వారా లైంగిక జీవిత అనుభవాన్ని పొందుతాను, ఆ శరీరంతో నన్ను నేను తాత్కాలికంగా గుర్తించడం ద్వారా దానిని నేను ఉత్తేజపరచబోతున్నాను.

శంకరుడు తన యోగశక్తితో అమరుకుని శరీరంలో ప్రవేశించి, రాజభవనంలో సమర్థవంతమైన మరియు న్యాయమైన పరిపాలనను కొనసాగించాడు. అతను ప్రేమ జ్ఞానాన్ని కూడా సంపాదించాడు. ఇంతలో, రాజు యొక్క అసాధారణమైన శ్రేష్ఠమైన నడకను బట్టి, ఏదో గొప్ప ఆత్మ రాజు శరీరంలో ప్రవేశించిందని అమరుకుని మంత్రులు గ్రహించి, రాజ్యంలో సంరక్షణ లేని అన్ని మృతదేహాలను కాల్చివేయమని ఆదేశించారు. నిర్ణీత గడువు ముగిసిందని అతని శిష్యులు

రాజభవనానికి సంగీతకారులుగా వచ్చి గుర్తు చేశారు. శ్రీ శంకరుడు రాజు శరీరం నుండి తన సూక్ష్మ శరీరాన్ని ఉపసంహరించుకున్నాడు. శ్రీ శంకరుడు తిరిగి తన శరీరంలోకి ప్రవేశించగానే, రాజు యొక్క దూతలు దానిని కాపలా లేకుండా కనుగొని అప్పటికే నిప్పు పెట్టారు.

శ్రీ శంకరులు వెంటనే లక్ష్మీ నరసింహుడిని ఉద్దేశించి ఒక శ్లోకం (లక్ష్మీ నరసింహ కరావలంబ స్తోత్రం) పఠించారు. నరసింహుని కృప వలన, అగ్ని ఆరిపోయింది మరియు శ్రీ శంకరుడు గుహ నుండి బయటకు వచ్చాడు. ఆయన ఆకాశం గుండా మండన మిశ్రుని ఇంటికి ప్రయాణించాడు, మండనడు మరియు ఉభయ భారతి ఆనంద పారవశ్యంతో ఆయనను సగౌరవంగా ఆహ్వానించినారు మరియు సింహాసనం లాంటి ఓ ఉచితాసనం అందించారు. ఉభయ భారతి ఆయనను ఇలా సంబోధించారు, 'నీవు బ్రహ్మకు, దేవతలకు, ఇతర జీవులకు ప్రభువు అయిన సదాశివుడివి, మరియు అన్ని విద్యలకు కూడా యజమానివి. ప్రపంచ పద్ధతులకు అనుగుణంగా లైంగిక ప్రేమ శాస్త్రంలో ప్రావీణ్యం సంపాదించడానికి నీవు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నావు. సూర్యుడు తమ కాంతిని నిగ్రహించినప్పుడు, చంద్రుడు మరియు నక్షత్రములు ప్రకాశించలేక అవమానం పొందినట్లు, నీ చేతిలో మేము ఓటమిని పొందినాము అనేది మాకు అవమానకరమైన విషయం కాదు. నేను ఇప్పుడు నా స్వర్గపు నివాసానికి వెళ్ళాలి. నన్ను అనుమతించు అని అన్నది. పిమ్మట ' శ్రీ శంకరులు, 'నువ్వు సరస్వతి అని నాకు తెలుసు, బ్రహ్మ భార్య మరియు శివుని సోదరి మరియు నీవు స్వచ్ఛమైన చైతన్యం కలిగినవాడివి.' భవిష్యత్తులో నేను ఋష్యశృంగగిరి (శృంగేరి) మరియు ఇతర ప్రదేశాలలో మీ కోసం ఆలయాలను ఏర్పాటు చేస్తాను. ఆ దేవాలయాలన్నింటిలోనూ మిమ్మల్ని మీరు వ్యక్తపరచమని, భక్తుల ఆరాధనను పొంది, వారికి వరాలను ప్రసాదించమని నేను మిమ్మల్ని వేడుకుంటున్నాను.' అలా చేయడానికి అంగీకరించి ఆమె భౌతిక ప్రపంచం నుండి అదృశ్యమైంది.

మండన మిశ్రుడు అన్ని ప్రాపంచిక కోరికలు మరియు ఆశయాలను అణచివేసి శంకరుని అనుచర్యులు అయ్యినాడు. శంకరుడు అతనికి మహావాక్యం 'తత్త్వమసి' ని ఇచ్చి అతనికి సురేశ్వరాచార్య అనే పేరు పెట్టాడు. ఆ విధంగా ప్రసిద్ధి చెందిన మండన మిశ్రుడు తన శిష్య పరంపర లోకి తీసుకొనిరాబడిన తరువాత, శంకరుడు మళ్ళీ తన లక్ష్యాన్ని ప్రారంభించాడు. తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ

**"Namami Bhagavatpadam' - Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya**

Our Website link : https://voiceofjagadguru.com/voj/

Telegram Channel : https://t.me/voiceofjagadguru

Our mail ID : info@voiceofjagadguru.com

**||आत्मबोध:||**    **||ātmabodha:||**    తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

अमनस्त्वान्न मे दु:खरागद्वेषभयादय: । अप्राणो ह्यमना: शुभ्र इत्यादि श्रुतिशासनात् ॥ ३३॥

అమనస్త్వాన్న మే దుఃఖరాగద్వేషభయాదయః |అప్రాణో హ్యమనాః శుభ్ర ఇత్యాది శ్రుతిశాసనాత్ .. 33..

నేను మనస్సు ను కాను, కాబట్టి నాకు రాగ ద్వేషములు, దుఃఖం మరియు భయం లేవు, ఎందుకంటే ఆత్మ కు ప్రాణము లేదు, మనస్సు లేదు, అది స్వచ్ఛమైనదని శృతి వాక్యము.




निर्गुणो निष्क्रियो नित्यो निर्विकल्पो निरञ्जन: ।
निर्विकारो निराकारो नित्यमुक्तोऽस्मि निर्मल: ॥३४॥

నిర్గుణో నిష్క్రియో నిత్యో నిర్వికల్పో నిరంజనః .

నిర్వికారో నిరాకారో నిత్యముక్తోఽస్మి నిర్మలః ..34..

ఆత్మ నిర్గుణం. దానికి వికారాలు, ఆకారాలు లేవు. మలినాలు లేవు, కర్మలు, కార్యాలు లేవు, వికల్పాలు లేవు. అది శాశ్వతం, నిర్మలమైనది, బంధరహితమైనది.

MARCH 16, 2024

A grand Shrauta Maha Sammelan was conducted as part of the Suvarna Bharati Mahotsava, commemorating the 50th year of Sannyasa Sweekara of Jagadguru Sri Sri Bharati Tirtha Mahasannidhanam, at Dakshinamnaya Sringeri Sri Sharada Peetham from Phalguna-Shukla-Panchami (March 14, 2024) to Phalguna-Shukla-Saptami (March 16, 2024) in the presence of Jagadguru Śankarācārya His Holiness Sannidhānam Śrī Śrī Śrī Vidhuśekhara Bhāratī Mahāswāmiji

अहमाकाशवत्सर्वं बहिरन्तर्गतोऽच्युत: । सदा सर्वसम: सिद्धो नि:सङ्गो निर्मलोऽचल: ॥३५॥

**అహమాకాశవత్సర్వం బహిరంతర్గతోఽచ్యుతః|సదా సర్వసమః సిద్ధో నిఃసంగో నిర్మలోఽచలః ..35..**

నేను ఆకాశం వలె  సర్వత్రా వ్యాపించి వున్నాను. నాకు మార్పు లేదు. నేను పరిశుద్ధుణ్ణి, సదా సర్వత్రా సమానముగా వ్యాపించి వున్నాను. నాకు సంగత్వం, మాలిన్యం, చలనం లేదు. (Will continue....)


Our mail ID : info@voiceofjagadguru.com

## Aparokṣānubhūti అపరోక్షానుభూతి

यस्मात्परमिति श्रुत्या तया पुरुषलक्षणम् । विनिर्णीतं विशुद्धेन कथं स्याद्देहकः पुमान् ॥ ३४॥

యస్మాత్పరమితి శ్రుత్యా తయా పురుషలక్షణం|వినిర్ణీతం విశుద్ధేన కథం స్యాద్దేహకః పుమాన్ .. 34..

" పరమాత్మ (పురుషుడు) కంటే ఉన్నతమైనది ఏదీ లేదు" అని శ్రుతి వచనం నుండి పురుషుని స్వభావాన్ని జ్ఞానులు నిర్ధారించారు. మరి ఈ శరీరం పురుషుడు (పరమాత్మ) ఎలా అవుతుంది?

सर्वं पुरुष एवेति सूक्ते पुरुषसंज्ञिते ।
अप्युच्यते यतः श्रुत्या कथं स्याद्देहकः पुमान् ॥ ३५॥

సర్వం పురుష ఏవేతి సూక్తే పురుషసంజ్ఞితే .

అప్యుచ్యతే యతః శ్రుత్యా కథం స్యాద్దేహకః పుమాన్ .. 35..

పురుష సూక్తంలో "సర్వం పురుషుడే" అని శృతి ప్రకటించింది. మరి ఈ శరీరం పురుషుడు ఎలా అవుతుంది?



असङ्गः पुरुषः प्रोक्तो बृहदारण्यकेऽपि च ।
अनन्तमलसंसृष्टः कथं स्याद्देहकः पुमान् ॥ ३६॥

అసంగః పురుషః ప్రోక్తో బృహదారణ్యకేఽపి చ .

అనంతమలసంసృష్టః కథం స్యాద్దేహకః పుమాన్ .. 36..

(March 11-13, 2017 at Mysore Vijaya Yatra, Jagadguru Shankaracharya His Holiness Sri Sannidhanam Sri Vidhushekhara Bharati Mahaswamigal)

బృహదారణ్యకంలో కూడా "పురుషుడు (పరమాత్మ) పూర్తిగా నిర్లిప్తుడు" అని చెప్పబడింది. లెక్కలేనన్ని మలినాలు ఉన్న ఈ శరీరం పురుషుడు ఎలా అవుతుంది? (Will Continue..)

Our mail ID : info@voiceofjagadguru.com

## శ్రీ గురు స్తోత్రం (గురు వందనం) - Sri Guru Stotram

स्थावरं जंगमं व्याप्तं यत्किंचित्सचराचरम् ।

तत्पदं दर्शितं येन तस्मै श्रीगुरवे नमः ॥ ४ ॥

స్థావరం జంగమం వ్యాప్తం యత్కించిత్సచరాచరమ్ |
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః || ४ ||

చరాచర జగత్తులో ఉన్న ప్రతి వస్తువులోనూ వ్యాపించి ఉన్న ఆ పరబ్రహ్మ స్వరూపాన్ని, ఆ మహా చైతన్యాన్ని చూపించిన గురువులకు నమస్కారం.

**चिन्मयं व्यापियत्सर्वं त्रैलोक्यं सचराचरम् ।**

**तत्पदं दर्शितं येन तस्मै श्रीगुरवे नमः ॥ ५ ॥**

చిన్మయం వ్యాపియత్సర్వం త్రైలోక్యం సచరాచరమ్ |
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః || 5 ||

జ్ఞానమే స్వరూపంగా కలిగి, చేతనాచేతన రూపమైన త్రిలోకముల యందు వ్యాపించియున్న ఏకైక జ్ఞేయ వస్తువును నాకు బోధించిన గురువునకు నమస్కారము.

**त्सर्वश्रुतिशिरोरत्नविराजित पदांबुजः ।**

**वेदांतांबुजसूर्योयः तस्मै श्रीगुरवे नमः ॥ ६ ॥**

త్సర్వశ్రుతిశిరోరత్నవిరాజిత పదాంబుజః |
వేదాంతాంబుజసూర్యోయః తస్మై శ్రీగురవే నమః || 6 ||

6. వేదాంత పద్మానికి సూర్యుడైన గురువునకు నమస్కారాలు, శ్రుతుల ద్వారా ప్రకాశింపబడిన

వారి పాదపద్మములకు నా నమస్కారములు.

**శృంగేరి లేఖలు (Letters of Sringeri)** - తెలుగు అనువాదము: భాస్కరానంద నాథ

Source: Glory of the Guru. Compiled by Smt. S. Vijayalakshmi, Salem

As narrated by S. Vijayalakshmi. # శ్రీ గురువుల ఆశీస్సులతో….

మదురైలోని వసంత నగర్ లో నా ఇల్లు చిత్తడి నేలగా ఉండేది, అందుకని గృహ నిర్మాణానికి కోసం మొత్తం ఇల్లు చదును చేసి, మరలా నూతన ఇల్లు కట్టబడినది అదే స్థలములో.

పర్యవసానంగా, పాములు ఒకప్పుడు వాటి నివాసంగా ఉండే ప్రాంతానికి తరచూ వెళ్లేవి. అనేక సందర్భాల్లో, మా కంచె మీద పాములు జారడం చూసి మా పొరుగువారు నాకు సమాచారం ఇచ్చారు. అతి త్వరలోనే మా ఇల్లు పొరుగు వారి చేత “పాముల ఇల్లు, సర్ప నిలయం" అనే పేరును సంపాదించింది. ఇద్దరు చిన్న పిల్లల తల్లిగా, నేను వారి భద్రత గురించి ఆందోళన చెందాను మరియు గురువులకు విజ్ఞప్తి చేశాను. "దయచేసి నా పిల్లలను ప్రాణాంతకమైన పాముల నుండి రక్షించండి, దయచేసి పాము నా ఇంటిలోకి ప్రవేశించకూడదు." అని ప్రార్థించినాను…

అన్నీ జీవ, నిర్జీవ రాశుల యొక్క హృదయాలలో, సమస్త ప్రాణులలో నివసించే నా గురువు నన్ను నిరాడంబరంగా చూస్తూ…”అధైర్యపడకు, గుండె దిటవు చేసుకో, రేపటి నుంచి పాములు మీ ఇంట్లోకి ప్రవేశించవు”…అని అభయమిచ్చినారు.

జనవరిలో ఓ రోజు ఉదయం, , పగటిపూట నా ఆరాధన తరువాత, నేను ఇంటి ప్రవేశ ద్వారం తెరిచాను. నల్లటి ఆరు అడుగుల పొడవైన త్రాచు పాము దాని చుట్ట విప్పుతూ, ప్రవేశద్వారం వద్ద జారడం చూసి ఒక్కసారి నా గుండె జల్లుమన్నది. నేను నా కుమార్తెతో "శ్రీ విద్యా! ఈ పొడవైన పాము ను చూడు!….అని అన్నాను.

“గురుదేవా దయచేసి మమ్మల్ని రక్షించండి" అని అరిచాను. ఆ క్షణంలో, వేగంగా మమ్మల్ని సమీపించే ఆ నాగు పాము ఒక్కసారి ఎవరో పిలిచినట్లుగా స్తంభింపబడి, ఏదో దైవిక ఆజ్ఞ ద్వారా స్పష్టంగా వెనక్కి తిరిగి గేటు నుండి బయటకు వెళ్ళిపోయినది. ఈ సంఘటనను తలచుకొన్నప్పుడల్లా నా వెన్నెముక లో చలి పుడుతుంది.

అప్పటి నుండి ఇంటి చుట్టూ ఉన్న తోటలో చాలా పాములు పరుగెత్తటం చూశాము. కానీ ఏ ఒక్కటీ ఇంట్లోకి ప్రవేశించ లేదు. అప్పుడప్పుడు తోటలో ఏదైనా పాము కనిపించడం జరిగితే మేము వెంటనే "శ్రీ గురో పాహిమాం” అనే గొప్ప మంత్రాన్ని పఠిస్తాము వెంటనే దైవిక జోక్యం ద్వారా, పాము మన వైపు చూస్తూ దాని మార్గాన్ని మార్చుకుంటుంది.

దయగల గురువులకు శరణాగతి పలికితే, ఆత్మార్పణం చేస్తే, వారు ఎంతటి విషపూరితమైన పాముల నుంచి అయినా, దుర్భాగ్యమైన విధి నుంచి అయినా సరే మనకు ఆశ్రయము ఇచ్చి, మనల్ని కోట లాగా కాపాడుతారు. శ్రీ గురుభ్యో నమః…

శ్రీ గురో పాహిమాం…పరమ దయాళో పాహిమాం…శృంగేరి జగద్గురో పాహిమాం…శ్రీ భారతీతీర్థ పాహిమాం.. శ్రీ విధుశేఖర భారతీ పాహిమాం….దాసోహం శృంగగిరి నాథ. సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు.

Our mail ID : info@voiceofjagadguru.com

Our Website link : https://voiceofjagadguru.com/voj/

Telegram Channel : https://t.me/voiceofjagadguru

Instagram Channel :
https://www.instagram.com/stories/voice_of_jagadguru_voj/3601249542534134684?igsh=MW90YW13N2c5b2hqaA==

WhatsApp Community Channel: https://chat.whatsapp.com/Ly4wlaTu8Kc3sjjEYU8KGu

YouTube Channel : https://youtube.com/@jagad-guru-channel?si=brkLFqiz8sZJ6UIl

| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon' Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It's Properties, Sringeri |
| Sri S N Krishnamurthy | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon' Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>—---------------------------------------<br>B Srimathi Veeramani | Web Director<br>—-----------------<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>—------------------------------------------------------------------------------<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon' Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |

Our mail ID : info@voiceofjagadguru.com